RNI: TELTEL12349

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

MSG మన సాక్షి గొంతుక

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 128 పేజీలు : 6 సోమవారం 02 డిసెంబర్ 2024

Digital Edition

## కాంగ్రెస్‌తో పొత్తు ఉండదు



మన సాక్షి గొంతుక డెస్క్ కేంద్రంగా కీలక సమీకరణాలు చోటు చేసుకుంటున్నాయి. మహారాష్ట్రలో విజయం తో బీజేపీ క్యాంపు జోష్ మీద కనిపిస్తోంది. త్వరలో జరిగే ఢిల్లీ, బీహార్ ఎన్నికలకు సిద్దం అవుతోంది.ఇదే సమయంలో కాంగ్రెస్ సైతం ఈ రెండు రాష్ట్రాల్లో పుంజుకోవాలని భావిస్తోంది. ఇదే సమయంలో ఆప్ - కాంగ్రెస్ పార్టీలు కీలక నిర్ణయం తీసుకున్నాయి. ఒంటరి పోటీనే ఉంటుందని కాంగ్రెస్ నుంచి సంకేతాలు వస్తుండటంతో..కేజ్రీవాల్ తాము ఢిల్లీ ఎన్నికల్లో సింగిల్ గానే పోటీ చేస్తామని ప్రకటించారు. దీంతో, ఢిల్లీలో ఎవరికి కలిసి వస్తుందనే లెక్కలు మొదలయ్యాయి.ఢిల్లీలో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల వేళ కాంగ్రెస్ తాము ఒంటరిగానే పోటీ చేస్తామని వెల్లడించింది. దీంతో, కేజ్రీవాల్ కీలక ప్రకటన చేసారు. తమకు ఎవరితోనూ పొత్తు ఉండదని తేల్చి చెప్పారు. ఇప్పటికే ఢిల్లీ ఎన్నికల కోసం ఆప్ కసరత్తు మొదలు పెట్టింది. 11 మందితో తమ అభ్యర్థుల తొలి జాబితా ప్రకటించింది. ప్రచారం ప్రారంభించింది. తిరిగి అధికారం దక్కించుకునే లక్ష్యంతో అడుగులు ముందుకు వేస్తోంది. దీంతో, 70 స్థానాలు ఉన్న ఢిల్లీ అసెంబ్లీ లో కాంగ్రెస్, ఆప్ ఎవరికి వారు వేర్వేరుగానే పోటీ చేయాలని నిర్ణయించాయి. ఢిల్లీలో కాంగ్రెస్ 15 ఏళ్లు అధికారంలో ఉంది. కానీ, ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి.గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ ఢిల్లీలో ఒక్క అసెంబ్లీ సీటు గెలవలేదు. అదే విధంగా గడిచిన రెండు పార్లమెంట్ ఎన్నికల్లోనూ ఖాతా తెరవలేదు. ఈ ఏడాదిలో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ - ఆప్ పొత్తుతో బరిలోకి దిగినా ఒక్క స్థానం గెలుచుకోలేక పోయాయి. హర్యానా లోనూ పొత్తు లేకుండానే రెండు పార్టీలు వేర్వేరుగా పోటీ చేసాయి. హర్యానాలో ఆప్ ఒక్క స్థానం కూడా దక్కించుకోలేదు. అధికారం ఖాయమని భావించినా హర్యానా చేజారింది. ఇక, మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల తరువాత ఢిల్లీలో ఆప్ - ఇండియా కూటమి పొత్తుతో బరిలోకి దిగుతాయని అంచనా వేసారు. కానీ, కేజ్రీవాల్ తమకు ఎవరితోనూ పొత్తు లేదని స్పష్టం చేసారు.



## ప్రధాని మోదీపై ప్రియాంక గాంధీ సంచలన వ్యాఖ్యలు

మన సాక్షి గొంతుక డెస్క్ కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. వయనాడ్లోని మనంతవాడిలో జరిగిన సమావేశంలో ఆమె ప్రసంగించారు. ప్రజల హక్కులు నిర్వీర్యం చేసేందుకు యత్నిస్తున్న శక్తులపై తాము పోరాటం చేస్తున్నానని..కానీ ప్రధాని మోదీ మాత్రం ప్రజల గురించి ఆలోచించకుండా తన స్నేహితుల అభివృద్ధి కోసం పనిచేస్తున్నారంటూ మండిపడ్డారు. ఇటీవల వయనాడ్లో వరదలు వచ్చినప్పుడు ప్రజలు తీవ్రంగా నష్టపోగా.. కేంద్రం ఎలాంటి సాయం చేయలేదని తెలిపారు.ఇప్పుడు వయనాడ్ ఎంపీగా తాను అక్కడి ప్రజల అవసరాలు, హక్కుల కోసం పార్లమెంటులో పోరాడుతానని వ్యాఖ్యానించారు. మనదేశంలో ఉన్న వ్యవస్థలను బలహీనం చేసేందుకు యత్నిస్తున్న వాళ్లకి వ్యతిరేకంగా ప్రజలంతా ఏకమై పోరాడాలని పిలుపునిచ్చారు. అలాగే కేంద్ర ఏజెన్సీలైన సీబీఐ, ఈడీలను కేంద్రం పావులుగా వాడుకుంటోందని విమర్శించారు. విపక్షాలను భయపెట్టేందుకు ప్రయత్నిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇదిలాఉండగా.. రెండ్రోజుల కేరళ పర్యటనలో భాగంగా ప్రియాంక, రాహుల్ గాంధీతో కలిసి శనివారం వయనాడ్కు వచ్చారు. తిరువంబాడిలోని ముక్కం, వండూరు, కొయ్యోడ్, నికంబూర్లోని కౌలై, మలప్పురం జిల్లాల్లో బహిరంగ సభల్లో ఆయన పాల్గొన్నారు. ఆ తర్వాత ప్రాంత ప్రజలను కలిసి.. వారి బాగోగులు తెలుసుకున్నారు. ఇటీవల జరిగిన వయనాడ్ లోక్సభ ఎన్నికల్లో ప్రియాంక గాంధీ 4 లక్షలకు పైగా ఓట్ల మెజార్టీతో గెలిచిన సంగతి తెలిసిందే.



## ఉత్కంఠకు తెర పడుతుందా?

### నేడు మహారాష్ట్ర సీఎం పేరు ఖరారు!

మన సాక్షి గొంతుక డెస్క్ మహారాష్ట్రలో బంపర్ మెజారిటీతో అధికారం తిరిగి దక్కించుకున్న మహాయుతి కూటమి తరఫున సీఎం ఎంపికలో ప్రతిష్టంభన నెలకొన్న సంగతి తెలిసిందే.ఫలితాలు వచ్చి, పది రోజులు గడుస్తున్నప్పటికీ సీఎం అభ్యర్థిని కూటమి నేతలు ప్రకటించలేదు. ముఖ్యంగా కూటమిలో అత్యధికంగా వందకు పైగా స్థానాలు దక్కించుకుని అతి పెద్ద పార్టీగా నిలిచిన బీజేపీ.. సీఎంగా తమ అభ్యర్థిని పీఠం ఎక్కించాలని భావిస్తోంది. రెండుసార్లు సీఎంగా పని చేసి, గత సర్కారులో ఉప ముఖ్యమంత్రి పదవి నిర్వహించిన దేవేంద్ర ఫడ్నవీస్.. మళ్లీ ఇంకోసారి ముఖ్యమంత్రిగా ఎంపికవ్వాలని పావులు కదుపుతున్నారు. కూటమిలోని మిగతా భాగస్వామ్యులైన శివసేన, ఎన్సీపీలు కూడా అధికారంలో వాటాకు తహతహలాడుతున్నాయి. ముఖ్యంగా శివసేనకు చెందిన అపద్ధర్మ ముఖ్యమంత్రి ఏకనాథ్ షిండే.. తన సీఎం పీఠం వీడేందుకు బెట్టు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఒకవైపు కూటమి నేతలు చర్చల్లో మునిగి తేలుతుండగా, మరోవైపు అర్ధాంతరంగా తన స్వగ్రామం సతారా జిల్లాలోని దారే గ్రామానికి షిండే రావడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే దీనిపై షిండే నర్మగర్భ వ్యాఖ్యలు చేశారు. కూటమికి తన అన్ కండీషనల్ సపోర్టు ఉంటుందని, సోమవారం సీఎం అభ్యర్థిని ప్రకటిస్తామని పేర్కొన్నారు.మాములుగానే తాను స్వగ్రామానికి వచ్చానని, తీరిక లేని షెడ్యూల్తో అలసిపోయానని, అందుకే స్వగ్రామంలో విశ్రాంతి తీసుకుంటున్నట్లు షిండే తెలిపారు. అయితే ఆయన్ను కలిసేందుకు అభిమానులు పోటెత్తడంతో కాస్త అనారోగ్యానికి గురైనట్లు తెలుస్తోంది. దీంతో త్వరలోనే ముంబైకి వెళ్తారని సమాచారం. నిజానికి ఈసారికి కూడా సీఎం పీఠం అధిష్టించాలనే షిండే భావించారు. తనకు కాకపోతే కుమారుడు, ఎంపీ శ్రీకాంత్ షిండేనైనా గద్దెనెక్కించాలని భావించారు. అయితే ఆయన ప్రయత్నాలు ఫలించలేక పోవడంతో సైలెంట్ అయినట్లు తెలుస్తోంది.

## రైతులకు గుడ్ న్యూస్..

### సంక్రాంతి తరువాత రైతు భరోసా



మన సాక్షి గొంతుక డెస్క్ రైతులకు సీఎం రేవంత్ రెడ్డి గుడ్ న్యూస్ చెప్పారు. ముఖ్యంగా రైతు భరోసా కార్యక్రమాన్ని అమలు చేస్తామని.. సంక్రాంతి పండుగ తరువాత పథకం నిధులు రైతుల అకౌంట్ లో జమ చేస్తామని ప్రకటించారువిధి, విధానాలను రాబోయే అసెంబ్లీ సమావేశాలలో నిర్ణయిస్తామన్నారు. బీఆర్ఎస్ నేతలు చెప్పే తప్పుడు ప్రచారాన్ని రైతులు నమ్మొద్దని కోరారు. డిసెంబర్ లో అసెంబ్లీ సమావేశాల్లో రైతు భరోసా పై చర్చిస్తామని తెలిపారు.మా ప్రభుత్వం రైతు భరోసా కొనసాగిస్తుంది. మారీచుడు వచ్చి అడ్డుకున్నా రైతు భరోసా ఆగదు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో సబ్ కమిటీ వేశామని తెలిపారు. ఉచిత విద్యుత్ ఇస్తామని చెప్పి ఇచ్చి చూపించాం. అలాగే రుణమాఫీ చేస్తామని చెప్పి చేసి చూపించామని తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ లు మారీచుల రూపంలో వస్తారు. ఎవ్వరూ ఆందోళన చెందకూడదన్నారు. రాబోయే రోజుల్లో సన్నాలకు కూడా బోనస్ లు ఇస్తామని తెలిపారు. రైతులు నాణ్యమైన సన్నాలు పండిస్తే.. వాటిని పేదలకే అందజేస్తామని తెలిపారు


## కాంగ్రెస్ గ్యారంటీల గారడీ ..




మన సాక్షి గొంతుక డెస్క్ భారాసకు, కాంగ్రెస్ పాలనకు ఏమాత్రం తేడా లేదని కేంద్రమంత్రి, భాజపా రాష్ట్ర కిషన్‌రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ గ్యారంటీల గారడీ..6 అబద్ధాలు 66 మోసాల పేరుతో భాజపా ఛార్జ్‌షీట్ విడుదల చేసింది. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడారు."కాంగ్రెస్ పార్టీ అలవికానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది. ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని ఈ ఏడాదిలో నెరవేర్చలేదు. వందరోజుల్లో నెరవేరుస్తామన్న హామీలు ఏడాది గడిచినా పూర్తి చేయలేదు. ప్రజా సమస్యలు పరిష్కరించని ఈ ప్రభుత్వం విజయోత్సవాలు చేస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం విజయోత్సవాలను చూసి ప్రజలు నివ్వెరపోతున్నారు.గతేడాది డిసెంబర్ 9న అందరికీ రుణమాఫీ చేస్తామని ప్రకటించారు. ఏడాది గడిచినా రుణమాఫీ అందరికీ పూర్తి కాలేదు. రైతు భరోసా కింద ఎకరానికి రూ.15 వేలు ఇస్తామని చెప్పారు. ఇప్పటివరకు ఈ ప్రభుత్వం ఒక్కసారి కూడా రైతుభరోసా ఇవ్వలేదు. ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేర్చడంలో భారాస పూర్తిగా విఫలమైంది. పదేళ్లపాటు నియంతృత్వపాలన, కుటుంబపాలన, అవినీతి పాలన సాగించింది. నిరంకుశ, అవినీతి పాలనను పదేళ్ల తర్వాత ప్రజలు గద్దె దించారు. భారాస, కాంగ్రెస్ పాలనకు ఏమాత్రం తేడా లేదు" అని కిషన్‌రెడ్డి విమర్శించారు.

# కానిస్టేబుల్ కిష్టయ్య 15వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి

కానిస్టేబుల్ కిష్టయ్య త్యాగం తెలంగాణ ఉద్యమానికి శాశ్వత స్ఫూర్తి పట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బొబ్బిలి మనోజ్ ముదిరాజ్ మన సాక్షి గౌంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో,







రాజేంద్ర నగర్ నియోజకవర్గంలోని,శంషాబాద్ టౌన్,మున్సిపాలిటీలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ తొలి అమరవీరుడు కానిస్టేబుల్ కిష్టయ్య 15వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు శంషాబాద్ బస్టాండ్ వద్ద అత్యంత శ్రద్ధాభరిత వాతావరణంలో జరిగాయి.కిష్టయ్య త్యాగానికి ఘన నివాళిపట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బొబ్బిలి మనోజ్ ముదిరాజ్ మాట్లాడుతూ:"కానిస్టేబుల్ కిష్టయ్య త్యాగం తెలంగాణ ఉద్యమానికి శాశ్వత స్ఫూర్తి. ఆయన చేసిన త్యాగాలను స్మరించుకోవడం, తెలంగాణ ఉద్యమ చరిత్రను భవిష్యత్ తరాలకు గుర్తు చేయడమే ఈ కార్యక్రమం లక్ష్యం" అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు,రంగారెడ్డి జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు బైరమణి మల్లేష్ ముదిరాజ్,కౌన్సిలర్ మేకల.వెంకటేష్,బొబ్బిలి కిష్టయ్య ముదిరాజ్, కుందేళ్ల సుద్దులు, బొబ్బిలి దీపక్, నుకం మురళి, శంకర్, తోట రాములు, బండి రమేష్, బొబ్బిలి శేఖర్, జిల్లా ఆనంద్, మహేందర్, కుందేళ్ల బిక్షపతి, జిల్లా శీను, మాలి రాము, గంట శ్రీరాములు, మెడికల్ ప్రవీణ్, నిమ్మ వేదవ్యాస్, జంగయ్య ముదిరాజ్, నూరుకొని మురళి, బిరుకోని శంకర్, ముత్తబోయిన రఘు, పళ్ళముని లింగం, పూలపల్లి సిద్ధులు, బొబ్బిలి ఉమామహేశ్వర్ తదితరులు.ఈ సందర్భంగా, పాల్గొన్నవారు కిష్టయ్య త్యాగాన్ని స్మరించుకుంటూ, ఉద్యమ చరిత్రను చిరస్థాయిగా నిలిపే ప్రయత్నం చేయాలని పిలుపునిచ్చారు."ఇలాంటి కార్యక్రమాలు కొత్త తరాలకు స్ఫూర్తినిస్తాయి మరియు ఉద్యమాల త్యాగాలను చరిత్రలో నిలిచేలా చేస్తాయి" అని ప్రతి ఒక్కరూ పేర్కొన్నారు.

# షాద్ నగర్ లో అంగరంగ వైభవంగ కార్తీక దీపోత్సవ కార్యక్రమం

దీపోత్సవ ఉత్సవాలలో పెద్ద ఎత్తున పాల్గొని హిందూ ఐక్యతను చాటిన షాద్ నగర్ ప్రజలు

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మన సాక్షి గౌంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో







షాద్ నగర్ పట్టణం హాజీపల్లి రోడ్డు ఆకుల మణయ్య గ్రౌండ్ లో ఛత్రపతి శివాజి కల్చరల్ %ఽ% సోషల్ ఆర్గనైజేషన్ సింగారం యాదగిరి నివాస్, సింగారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా అంగరంగ వైభవంగ నిర్వహించిన లోకకళ్యానార్థం, సామూహిక కార్తీక దీపోత్సవం వేడుకలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.ఉత్సవాలలో భాగంగా శివానంద స్వామి, గౌరయ్య స్వామి, సంగయ్య స్వామి, మహేష్ స్వామి, ప్యాట అశోక్, వంశీ కృష్ణ, చెట్ల వెంకటేష్, మల్చలం రాము, బర్మలి జంగయ్య తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ,కార్తీక మాసోత్సవం సందర్భంగా షాద్ నగర్ పట్టణంలో ఛత్రపతి శివాజి కల్చరల్ %ఽ% సోషల్ ఆర్గనైజేషన్ వారు నిర్వహించిన కార్తీక దీపోత్సవ వేడుక లో అందరూ పాల్గొని, షాద్ నగర్ ప్రజలు హిందూ ఐక్యత ను చాటారని అభినందించారు.అదేవిధంగా, షాద్ నగర్ పట్టణంలో ఇంత గొప్ప కార్యక్రమం నిర్వహించిన ఛత్రపతి శివాజి కల్చరల్ %ఽ% సోషల్ ఆర్గనైజేషన్ వారికి అభినందనలు తెలిపారు.భారతీయులు వెయ్యి సంవత్సరాల బానిసత్వం కారణంగా సనాతన ధర్మం గురించి పూర్తిగా అవగాహన లేకున్నప్పటికీ, ఈ రోజు సనాతన ధర్మాన్ని నిత్యం ఆచరిస్తూ, హిందూ ధర్మం కోసం అందరూ పోరాడాలని మరియు భారతదేశంలో హిందూ ధర్మం ఎంతో గొప్పదని తెలిపారు.ప్రపంచ దేశాలు భారతదేశం వైపు చూస్తున్నాయి అని చెప్పారు.ప్రపంచంలో ఉన్న జీవచరరాశులన్నీ సమానమే అని భోధించిన గొప్ప ధర్మం సనాతన ధర్మమని అన్నారు.హిందూ ధర్మాన్ని విచ్చిన్నం చేయడానికి కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నాయని, హిందువులందరూ ఐక్యతతో ఉండి మన ధర్మాన్ని కాపాడుకోవాలని అన్నారు.హిందూ ధర్మం ఉన్నప్పుడు మాత్రమే దేశం సురక్షితంగా ఉంటుంది అని చెప్పారు.ఈ కార్యక్రమంలో షాద్ నగర్ పురప్రాంత ప్రముఖులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ ఎన్. బాల మల్లేష్అకాల మరణం పార్టీకి తీరని లోటు

సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య రాజేంద్రనగర్ డిసెంబర్ 1 (మన సాక్షి గౌంతుక )




శంషాబాద్,కమ్యూనిస్టు ఉద్యమానికి జీవితాన్ని అంకితం చేసిన సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్. బాల మల్లేష్ గుండెపోటుతో అకాల మరణం చెందారు. ఈ సందర్భంగా సీపీఐ రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శంషాబాద్ కేంద్రంలో ఆయన చిత్రపటానికి ఘన నివాళి అర్పించారు.సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ,"ఎన్. బాల మల్లేష్ పార్టీకి, ఉద్యమాలకు అసమాన సేవలందించారు. ఆయన జీవితం త్యాగం, కృషి, ప్రజల హక్కుల సాధనకు ప్రతీకగా నిలుస్తుంది" అని కొనియాడారు.1966, జూన్ 15న ఉమ్మడి రంగారెడ్డి జిల్లా యాప్రాల్ గ్రామంలో నిరుపేద కుటుంబంలో జన్మించిన బాల మల్లేష్ చిన్ననాటి నుండి విద్యార్థి ఉద్యమాల్లో చురుకుగా,పాల్గొన్నారు.విద్యార్థి ఉద్యమ నేతగా:,ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన,కార్యదర్శి,అధ్యక్షుడిగా.,క్యాపిటేషన్ ఫీజుకు వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్వహించి, విద్యార్థుల సమస్యలపై గొప్ప నాయకత్వం చూపారు.ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా 12 సంవత్సరాల పాటు విధులు నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు పాటుపడుతూ, బీసీ హక్కుల సాధనలో క్రియాశీలక పాత్ర పోషించారు.సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా, ఇటీవల జాతీయసమితిసభ్యుడిగా,ఎన్నికయ్యారు.బాల మల్లేష్,పార్టీకి, ప్రజా ఉద్యమాలకు తన జీవితాన్ని అంకితం చేశారు. ఎలాంటి బాధ్యత అప్పగించినా, దానిని వీరసైనికుడిలా స్వీకరించి పూర్తిచేశారు. వామపక్ష పార్టీలతో పాటు మేధావులు, సామాజిక కార్యకర్తలను సమన్వయం చేసేందుకు విశేష కృషి చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు,కే. రామస్వామి, ప్రభు లింగం, యాదగిరి, దత్తు నాయక్, సత్యనారాయణ, నర్రగిరి, మహేశ్వర మండలంలో పల్నాటి యాదయ్య, బాలాపూర్ మండల కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, శంకరపల్లి సుధీర్, మోహన్ రెడ్డి, మంజుల, తదితరులు.ఈ కార్యక్రమంలో నాయకులు,ఆయన,సేవలను,కొనియాడుతూ, "మల్లేష్ జీవితం, త్యాగాలు ఈ తరానికి మరియు భవిష్యత్ తరాలకు స్ఫూర్తి ప్రదాతలుగా నిలుస్తాయి" అని అన్నారు."పార్టీకి, ప్రజల హక్కుల సాధనకు ఆయన చేసిన కృషి ఎప్పటికీ మరిచిపోలేనిది."

# సెంట్రింగ్ యూనియన్ నూతన కమీటీ ఎన్నిక

## భవన నిర్మాణ సెంట్రింగ్ యూనియన్ అధ్యక్షుడిగా యాట మహేందర్

మన సాక్షి గౌంతుక బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా, బచ్చన్నపేట మండల భవన నిర్మాణ సెంట్రింగ్ యూనియన్ అధ్యక్షుడిగా యాట మహేందర్, ఉపాధ్యక్షులుగా ఎద్దు రవీందర్ ,ప్రధాన కార్యదర్శిగా కుర్రం సాగర్ సహాయ కార్యదర్శిగా జంజాల ఉపేందర్, కోశాధికారిగా పిట్టల నవీన్, ఆర్గనైజర్ గా దేవి కరుణాకర్లను యూనియన్ సభ్యులు ఎన్నుకున్నారు. సభ్యులందరూ అధ్యక్షుడిని ,ఉపాధ్యక్షుడి ని శాలువలతో సన్మానించారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు యాట మహేందర్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో అధ్యక్షుడుగా ఎన్నుకున్న సభ్యులకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెంట్రింగ్ వర్కర్ల సమస్యలు పరిష్కరిస్తానన్నారు.భవన నిర్మాణ సెంట్రింగ్ యూనియన్ సంఘం నూతనంగా ఏర్పడ్డ కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలుపుతూ అందరూ కలిసికట్టుగా ఉండి సంఘాన్ని బలోపేతం చేసుకోవడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సంఘంలోని సమస్యలు పరిష్కరించడానికి అందరం ఒకతాటిపై ఉండాలని ఆయన అన్నారు.



# తొర్రూర్ ఆర్టీసీ డిపో ముందు సాగర సంగమం...

**ప్రయాణికులకు సిబ్బందికి మురికి నీరు స్వాగతం...**

**నెలలు గడుస్తున్న పట్టించుకోని అధికారులు...**

**కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా అధికారుల అల సత్వమా...**

**ఈగలు దోమలు తో చుట్టుపక్కల వారికి ఇబ్బంది...**

**స్వచ్ఛభారత్ జాడ లేని తొర్రూర్ ఆర్టీసీ డిపో...**



మన సాక్షి గౌంతుక/ తొర్రూరు డిసెంబర్ 01: తొర్రూర్ ఆర్టీసీ డిపో ముందు పాల కేంద్రం నుండి కొత్తగా ఏర్పాటు చేసిన డ్రైనేజీ నుండి మురికి కాలువ నుండి నీరు చేరి బస్ డిపో ముందు కాలువ పూర్తి చేయకపోవడంతో కాలువలో నుండి వచ్చే మురికినీరు బస్ డిపో ముందు వరంగల్ ఖమ్మం హైవే రోడ్డుపై ఒక నదిలా ప్రవహిస్తున్నది. మురికి నీరు రోడ్డు మీద చేరడంతో బస్సు డిపో ముందు బస్సులో ప్రయాణించే ప్రయాణికులకు చాలా ఇబ్బందిగా ఉంది. ప్రయాణికులు కూసోవడానికి డిపో ముందు బెంచి ఉన్న దానిమీద కూసునే భాగ్యం ప్రయాణికులకు కలవడం లేదు. ప్రయాణికులు బస్ కోసం వేచి ఉన్నప్పుడు మురికి నీటి నుండి వచ్చే దుర్గంధాన్ని ప్రయాణికులు పీల్చుకొని రోగాల పాలు కావలసి వస్తున్నది. డిపోలోకి వెళ్లే సిబ్బంది టూ వీలర్స్ పై బయటికి లోపటికి వెళ్లే క్రమంలో ప్రయాణికుల మీద మురికి నీరు వారి పరిశుభ్రమైన బట్టల పై పడుతున్నది. ఇప్పటికైనా మేల్కొని అధికారులు ప్రయాణికులకు చుట్టుపక్కల వారికి ఇబ్బంది కలగకుండా చూడవలెనని ప్రజలు ప్రయాణికులు కోరుతున్నారు.

# మంచాల గ్రామస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

-క్రీడలు యువతలో స్నేహభావం పెరుగుతుంది

-క్రీడలు శారీరక ఎదుగుదలకు తోడ్పడుతాయి

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి**



మన సాక్షి గౌంతుక ప్రతినిధి మంచాల: రంగారెడ్డి జిల్లా మంచాల గ్రామంలోని మంచాల సూపర్ స్టార్స్ ఆర్గనైజర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన సీజన్-3 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి ,మంచాల మాజీ ఎంపిటిసి సభ్యులు ఎడ్మ నరేందర్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి ఇలాంటి శారీరక ఎదుగుదల తోడ్పడే క్రీడల పట్ల ఆసక్తి చూపుతూ ముందుకు సాగాలని, యువతలో క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని క్రీడల పట్ల స్నేహభావం పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మంచాల మాజీ ఎంపీటీసీ సభ్యులు ఎడ్మ నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పుల సురేష్, శ్రీశైలం యాదవ్, శివ మాధవ యాదవ్, గ్రామస్తులు వినయ్, రాజేష్, యాదగిరి, మహేష్, క్రీడాకారులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉపాధ్యాయ కొలువులు సాధించిన పలువురిని

## సన్మానించిన మండల పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్...



మన సాక్షి గౌంతుక/ తొర్రూర్ డిసెంబర్ 1:ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు సేవలు అందించి మన్ననలు పొందాలని తొర్రూర్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ అన్నారు తాజాగా డీఎస్సీ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రభుత్వ ఉపాధ్యాయులుగా కొలువులు సాధించిన పలువురుని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని హరిపిరాల గ్రామంలో సత్కరించారు,ఉపాధ్యాయులుగా ఎంపికైన మాచర్ల మమత, కోట తేజస్విని, వల్లపు స్రవంతి, గుండ్ల అనుష, కూరపాటి అనిత,పోతుకునూరి వినోద్ కుమార్, అనబత్తుల సందీప్, గుండ్ల మురళి లను శాలువాతో సత్కరించి మెమెంటో బహుకరించారు.ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ..సమాజంలో అన్ని రంగాల్లో స్థిరపడే వారికి ఉపాధ్యాయ రంగమే కీలకమని తెలిపారు. సమాజం సన్మార్గంలో నడవడానికి ఈ రంగం దోహదపడుతుందన్నారు. పేద బిడ్డలకు ఉత్తమ విద్య అందించి వారిని అత్తమ్మ పౌరులుగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగం ప్రజలకు సేవ చేయడానికి ఒక వరమని, ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ప్రజలకు జవాబుదారీగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు తోట అశోక్, ఎన్ఎస్ యూఐ అధ్యక్షుడు వల్లపు యాకందర్, నాయకులు గద్దల మధు, గద్దల వెంకటేష్, రావుల రణధీర్ రెడ్డి, బొంపల్లి రాము, చిన్న అబ్బయ్య, సారయ్య, కె.రమేష్, బుద్ధారపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మాపూర్ గ్రామంలో ఉచిత కరాటే శిబిరం

షాద్ నగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే సార వినయ్ కుమార్ గౌడ్ ప్రోత్సాహం
మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో




రంగారెడ్డి జిల్లా కొత్తూరు మున్సిపాలిటీ, తిమ్మాపూర్ గ్రామంలో కరాటే మాస్టర్ శివకృష్ణ గౌడ్ నిర్వహిస్తున్న ఉచిత కరాటే శిబిరాన్ని షాద్నగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, అమ్మ మెమోరియల్ చారిటబుల్ ఫౌండేషన్ చైర్మన్ సార వినయ్ కుమార్ గౌడ్, గుర్తించి కరాటే టీంకి ఉచితంగా కరాటే కిక్ బాక్సింగ్ బ్యాగ్ మరియు హ్యాండ్ గ్లౌజ్ ల సెట్ అందజేశారు.ఈ సందర్భంగా సార వినయ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ,"గ్రౌండ్ లేదు కదా మీకు?" అని అడిగారు. అయితే, "గ్రౌండ్ లేకున్నా పరవాలేదు, ఎక్కడైనా సరే విద్యార్థులు విద్యను అభ్యసించాలని" తెలిపారు.విద్యార్థులు అందరూ ఎక్కడైనా సరే నేర్చుకుంటామనే నమ్మకంతో విద్యార్థులను చూసి గర్వపడుతున్నాను అని పేర్కొన్నారు.తిమ్మాపూర్ గ్రామంలోని కరాటే విద్యార్థులను అభినందిస్తూ, ఎలాంటి సహాయం అయినా నేను చేస్తాను అని అన్నారు.ఆడపిల్లలకు ఆత్మరక్షణ కోసం కరాటే చాలా ముఖ్యం అని, శారీరక, మానసిక అభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుంది అని తెలిపారు."మీరు ఇక్కడే కాకుండా జాతీయ, అంతర్జాతీయ కరాటే పోటీలలో ముందంజ ఉండాలి. ఎన్నో బహుమతులు గెలవాలి" అని విద్యార్థులకు ధైర్యం ఇచ్చారు.మరింతగా, కరాటే నేర్పిస్తున్న శివకృష్ణ మాస్టర్, మీ తల్లిదండ్రులు, మీ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమం విద్యార్థులకు మరింత ప్రేరణను ఇచ్చినట్లు, సార వినయ్ కుమార్ గౌడ్, సందేశం విద్యార్థులకు దోహదపడింది.

# కోర్టు నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయాలి: ఎమ్మెల్సీ కోటిరెడ్డి

మన సాక్షి గొంతుక ప్రతి నిధి నాగార్జున సాగర్ నియోజకవర్గం





నల్లగొండ జిల్లా: నాగార్జునసాగర్ నియోజకవర్గం.నిడమనూరు మండల కేంద్రంలోనూతనంగా నిర్మించబోయే నూతన కోర్టు భవన నిర్మాణ పనులను సకాలంలో నిర్మించాలని.నల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు,బార్ అసోసియేషన్ అధ్యక్షుడు యం.సి కోటిరెడ్డి అన్నారు.జిల్లా ప్రధాన న్యాయమూర్తి నాగరాజు తో కలిసి కోర్టు భవన నిర్మాణ పనులను పర్యవేక్షించి,అధికారులను త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. మండలానికి విచ్చేసిన న్యాయమూర్తి ని బార్ అసోసియేషన్ సభ్యులు పుష్పగుచ్చం ఇచ్చి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో.ఇన్చార్జి జూనియర్ సివిల్ జడ్జ్ సుమ బాల,బార్ అసోసియేషన్ న్యాయవాదులు మువ్వ అరుణ్ కుమార్,బొల్లం శ్రీనివాస్ యాదవ్,పుల్లారెడ్డి,వలసాని నాగరాజు,మాయకోటీ వినోద్, పొదిల శ్రీనివాస్,మేఘారెడ్డి, గోదాల వెంకట్ రెడ్డి,మట్టయ్య,జయమ్మ,స్వర్ణలత,లలిత, కోటేశ్వర్ రెడ్డి,బి. యస్.యన్ రాజు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# కొండగట్టు అంజన్న ఆలయంలో సినీ నటుడు హీరో శ్రీకాంత్






మన సాక్షి గొంతుక /మల్యాల ప్రతినిధి

హీరో శ్రీకాంత్,నటుడు చంద్రకాంత్,నిర్మాత విజయ్ లు ఆదివారం కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.ఆలయ అర్చకులు వేదోచ్చరణ తో స్వాగతం పలికారు.ఆలయ ఈఓ ఎం.రామకృష్ణ రావు శేషవస్త్రం కప్పి లడ్డు ప్రసాదం, స్వామివారి చిత్ర పటం అందజేశారు.నటుడు శ్రీకాంత్ మాట్లాడుతూ కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.వీరి వెంట ఏ ఈ ఓ వి అంజయ్య,పర్యవేక్షకులు గుండి హరిహర్నాథ్, సునీల్ , ప్రధాన అర్చకులు రామకృష్ణ, ఉప ప్రదాన అర్చకులు చిరంజీవి, చంద్ర శేఖర్,ఆలయ ఇన్స్పెక్టర్ చెక్కిళ్ళ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెదురువెల్లి భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో-

పేదింటి బిడ్డకు ప్రభుత్వ కొలువు సాధించిన శ్రావణిని సత్కరించిన గ్రామస్తులుపట్టుదల ఉంటే సాధించలేనిదేమీ లేదని నిరూపించింది ఆ యువతి మన సాక్షి గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో




. కేశంపేట మండల పరిధిలోని నిర్దవెల్లి గ్రామానికి చెందిన అవ్వారి శ్రీనివాస్, రమాదేవిల చిన్న కూతురు శ్రావణి, పేదరికాన్ని జయించి తన కోరికైన ప్రభుత్వ ఉద్యోగ లక్ష్యాన్ని సాధించింది.పేదరికం వెంటాడినా, తాను అనుకున్న లక్ష్యం కోసం అహర్నిశలూ శ్రమించి ఇటీవల తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్ 4 పరీక్షల్లో ప్రతిభ కనబరిచి జూనియర్ అసిస్టెంట్ (కమీషనర్ ఆఫ్ కమర్షియల్ టాక్స్, రంగారెడ్డి) ఉద్యోగం సాధించింది.ఈ సందర్భంగా, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెదురువెల్లి భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం గ్రామస్తులు శ్రావణిని సత్కరించారు.ఈ కార్యక్రమంలో దిద్దెల జంగయ్య, దిద్దెల ముత్యాలు, చాకలి శేఖర్, ఆకుల రామకృష్ణ, ఖాజపాష, బద్క తిరుపతయ్య, రాజేందర్, రొయ్యల జంగేశ్, మొహిజ్ ఖాన్, తరుణ్ సాయి, కాంగ్రెసు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి రంగారెడ్డి

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:





రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని జల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవ సభ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి పాల్గొని విద్యార్థులకు వ్యాసరచన పోటీలను ప్రారంభించి అందులో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన లో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధిని కనపరుస్తూ ముందుకు సాగుతున్నదని ప్రతి పేద వారికి సంక్షేమ పథకాలు నేరుగా అందుతున్నాయని అన్నారు. నియోజకవర్గం లోని అన్ని పాఠశాలలో విద్యార్థులకు మౌలిక వసతుల తోపాటు , నాణ్యమైన విద్యను అభ్యసించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా విద్యా అధికారి, ఇబ్రహీంపట్నం రెవిన్యూ డివిజన్ అధికారితో పాటు మండల, మున్సిపల్ అధికారులు ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



## బి ఎన్ ఆర్ కే ఎస్ టౌన్ అధ్యక్షులుగా

# గంధమల్ల కిష్టయ్య ఏకగ్రీవ ఎన్నిక.

మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం. బచ్చన్నపేట భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం టౌన్ అధ్యక్షులుగా గంధమాల కిష్టయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఉపాధ్యక్షులుగా రాగిరి సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శిగా గంధమల్ల నరేష్,సహాయ కార్యదర్శిగా ఇరుగు మహేందర్, కోశాధికారిగా కుక్కుడాల పాండురంగం,ఆర్గనైజర్ గా గుడ్ల మనోహర్,లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, టౌన్ అధ్యక్షులు గంధమల్ల కిష్టయ్య మాట్లాడుతూ భవన కార్మికులకు ఎ లాంటి సమస్యలు వచ్చిన తమ ముందుండి పరిష్కరిస్తానని వెల్ఫేర్ బోర్డును ప్రవేట్ సంస్థలకు అప్పగించకుండా ప్రభుత్వ పరంగా సంక్షేమ పథకాలు అమలుపరచాలని 50 సంవత్సరాలు నిండిన కార్మికుడికి 5000 పెన్షన్ ఇవ్వాలని కార్మికుల బ్రతుకున్నంత వరకు కార్డును కొనసాగించాలని కోరారు కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎద్దు నాగయ్య,అల్వాల ఎల్లయ్య, కుకుడాల పుల్లయ్య,అల్వాల నాగరాజు, రాగిర్ మురళి,గంధమాల జంపెయ్య, టేకులపల్లి సంపత్, కర్రె రవికుమార్ సిద్ధులు,కేశయ్య,కిషన్, జంధ్యాల ఉపేందర్,తదితరులు పాల్గొన్నారు.

# పంతు నాయక్ సేవలు చిరస్మరణీయం....మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్

ఆమనగల్లు డిసెంబరు 1(మన సాక్షి గొంతుక )




ఆమనగల్లు మాజీ ఎంపీపీ గిరిజనుల ముద్దుబిడ్డ పంతు నాయక్ సేవలు చిరస్మరణీయమని కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. గిరిజన జాతి కోసం మరియు తన జాతి అభ్యున్నతి కోసం ఎంతగానో పోరాడిన మహానీయుడు పంతు నాయక్ అని ఆయన కొనియాడారు.అలాంటి పంతు నాయక్ తమ మధ్యన లేకపోవడం బాధాకరమని అన్నారు. ఆయన భౌతికంగా లేకపోయినా, ఆయన చేసిన సేవలు ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచిపోయాయని తెలిపారు.ఇవాళ ఆయన వర్ధంతి సందర్భంగా మైసిగండిలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి లచ్చిరాం నాయక్, ప్రియా రమేష్, మాజీ సర్పంచ్ తులసి రామ్ నాయక్, ఐక్యవేదిక అధ్యక్షులు రాఘవేందర్, పంతు నాయక్ కుమారుడు భాస్కర్ నాయక్, నాయకులు కృష్ణ, గోపాల్, రాజ్ కుమార్, అంజి, జగన్, శ్రీకాంత్, భాస్కర్, శ్రీను నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతు ప్రభుత్వం...

## ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ 175 వేల కోట్ల బ్యాంకు బకాయి ప్రభుత్వం చెల్లించింది...

## .......... జువ్వాడి కృష్ణారావు



మన సాక్షి గొంతుక కోరుట్ల ప్రతినిధి డిసెంబర్ 01: కోరుట్ల పట్టణంలోని జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణా రావు విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి కావస్తున్న సందర్భంగా నిర్వహించిన రైతు సంబరాల్లో రైతులు పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు 18 వేల కోట్ల రుణమాఫీ చేయడం జరిగిందని కొన్ని సాంకేతిక కారణాల వల్ల మిగిలిన రైతులకు కూడా త్వరలోనే రుణమాఫీ చేస్తామని శనివారం నిర్వహించిన రైతు పండుగలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేయడం జరిగిందన్నారు.రుణమాఫీ కాకుండా మిగిలి ఉన్న 2740 కోట్ల రుణమాఫీ త్వరలోనే పూర్తి చేస్తామని రైతు బీమాతో పాటు సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు.కోరుట్ల నియోజకవర్గ పరిధిలోనే కేవలం అయిలాపూర్ గ్రామంలో 44 మంది రైతులకు 3376 క్వింటాళ్ల వరి ధాన్యానికి 16 లక్షల 88 వేల 100 రూపాయల బోనస్ ఇవ్వడం జరిగింద న్నారు.కోరుట్ల నియోజకవర్గ పరిధిలో 15957 మంది రైతులకు రుణమాఫీ చేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతు ప్రభుత్వమని రేవంత్ రెడ్డి పాదయాత్రలో భాగంగా కోరుట్ల నియోజకవర్గ పరిధిలోని ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ వద్ద బస చేసినప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తప్పకుండా ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తామని మాట ఇవ్వడం జరిగిందన్నారు.ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ కోసం కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని కమిటీ సూచన మేరకు 4 బ్యాంకుల్లో ఉన్న 175 కోట్ల రుణాన్ని ప్రభుత్వం చెల్లించిందని మిగతా 25 వేల కోట్లు మేనేజ్మెంట్ వారు చెల్లించడం జరిగిందన్నారు.త్వరలోనే ఫ్యాక్టరీ పున: ప్రారంభం కోసం ప్రభుత్వం చర్యలు చేపడు తుందన్నారు.ఎన్నికల్లో వచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఆరోగ్య శ్రీ 10 లక్షల రూపాయలకు పెంచడం జరిగిందన్నారు అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతుల కోసం ఇన్సూరెన్స్ కూడా చేయడం జరిగిందన్నారు విద్య వైద్యంపై కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తుందన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లకు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు ఈ సమావేశంలో కోరుట్ల పట్టణకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి పుల్లూరి వెంకటేష్ గౌడ్ ఎంఎప నయిం కార్యదర్శి మ్యాకల నర్సయ్య యువజన కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి అన్నం అనీల్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## కరాటే లో గోల్డ్ మెడల్ సాధించిన కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థి నెమురి హర్షిణి

మన సాక్షి గొంతుక కోరుట్ల ప్రతినిధి డిసెంబర్ 01:జాతీయ స్థాయి కరాటే కరీంనగర్ ఇండోర్ స్టేడియంలో ఇటీవల జరిగిన కంపటిషన్ కృష్ణంరాజు మెమోరియల్ కప్ 2024 నవంబర్ 22,23,24 తేదీలలో జరిగిన కాంటినెంటల్ షోటోకన్ కరాటే డు ఇండియా (సి ఎస్ కె ఐ) ఆధ్వర్యంలో అల్ ఇండియా ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థి నేమూరి హర్షిణి ప్రతిభ చూపినందుకు సింగిల్ కాంపిటీషన్లో ప్రథమ బహుమతి గోల్డ్ మెడల్ గ్రూప్ విభాగంలో ప్రథమ బహుమతి గోల్డ్ మెడల్ సాధించి నందుకు పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ కరాటే కొచ్ అల్లే రమేష్ ను అభినందించారు.




## డాక్టర్ పేట భాస్కర్ ను పరామర్శించిన దాసర్ల శ్రీశైలం



ఈమధ్యనే ప్రమాద వశాత్తు యాక్సిడెంట్ లో కాలుకు గాయమై ఇంట్లో విశ్రాంతి పొందుతున్న తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ ను తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ఓయూ నేత, న్యాయవాది దాసర్ల శ్రీశైలం ఆదివారం కోరుట్ల పట్టణంలోని పేట భాస్కర్ నివాసం కు వచ్చి పరామర్శించారు.ప్రజా గొంతుకగా నిరంతరం ఉద్యమించే నేతకు ఇలా జరగడం బాధాకరమని ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకొని తొందరగా కోలుకోవాలని అకాంక్షించారు. ఈసందర్భంగా మొదటి సారి తన ఇంటికి వచ్చిన శ్రీశైలం ను భాస్కర్ ఘనంగా సన్మానించారు.బితెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలను నెరవేర్చాలని సిఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి... ఆమరుల బలిదానాల పునాదుల మీద సిద్దించిన తెలంగాణలో గత కేసీఆర్ పాలనలో ఉద్యమకారులకు అన్యాయం జరిగిందని అలాంటి తప్పిదాలు పునరావృతం కాకుండా తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలను నెరవేర్చాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాసర్ల శ్రీశైలం విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్ తో కలిసి పాత్రికేయులతో శ్రీశైలం మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీల ప్రకారం ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయ్యాలని, ప్రజాపాలనలో ప్రకటించిన రెండు వందల ఐబై గజాల స్థలం కేటాయించి ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేయాలన్నారు. అదే ప్రధాన లక్ష్యంతో గత అక్టోబర్ మాసంలో అదిలాబాద్ నుండి హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ వరకు ఉద్యమకారుల సంఘం పాదయాత్ర చేసిందని దానికి ప్రజాసంఘాల జేఏసీ అధ్యక్షులు పేట భాస్కర్ సంపూర్ణ మద్దతు ఇచ్చింది గుర్తు చేశారు. ఉద్యమకారులకు ప్రభుత్వం తగిన ప్రాధాన్యత ఇవ్వాలని లేని పక్షంలో మరోసారి ఫిబ్రవరి ఒకటో తేదీ నుండి15 వరకు మక్తల్ నుండి వయా కొడంగల్ ఉస్మానియా యూనివర్సిటీ వరకు పాదయాత్ర కోనసాగిస్తామన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం తెలంగాణ ఉద్యమకారుల సంఘం పక్షాన పోటీ చేస్తామని దాసర్ల శ్రీ శైలం స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో మున్నునుకాపు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎలిశెట్టి గంగారెడ్డి, ఎన్ ఎస్ ఎఫ్ అధ్యక్షులు షాహేద్ మహ్మద్ షేక్, అంబేద్కర్ సంఘం పట్టణ అధ్యక్షులు శనిగారపు రాజేష్, నాయకులు పడిగల అజేయ్, గణేష్ ,రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ మున్సిపాలిటీ నిధుల కేటాయింపులపై విచారణ డిమాండ్

– బీఎస్పీ రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ దొడ్డి శ్రీనివాస్




మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి బ్యూరో షాద్ నగర్ మున్సిపాలిటీ నిధుల కేటాయింపులు, పన్నుల వసూళ్లలో అవకతవకలపై బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ దొడ్డి శ్రీనివాస్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మౌలిక సదుపాయాల అభివృద్ధికి మున్సిపాలిటీ నిధులు వినియోగించాల్సిన పాలకవర్గం, అవినీతికి పాల్పడి హంగులు, ఆర్భాటాల కోసం కోట్లు వెచ్చిస్తోందని ఆయన ఆరోపించారు షాద్ నగర్ మున్సిపాలిటీలో నిధుల కేటాయింపు, వాటి వినియోగంలో అవకతవకలపై విజిలెన్స్ శాఖ వెంటనే దర్యాప్తు ప్రారంభించాలని డిమాండ్ చేశారు.అధికారుల తీరుపై విమర్శలు:పన్నుల రూపంలో ప్రజల నుండి వసూలు చేసిన నిధులను అనవసర పనుల కోసం వృథా చేస్తూ, కొందరు అధికారులు, పాలకవర్గం ఎగబడి తీసుకుంటున్నారని శ్రీనివాస్ ఆరోపించారు.చిన్న పనులకు పెద్ద బిల్లులు:చిన్న పనులకు పెద్ద బిల్లులు వేసి నిధులను దుర్వినియోగం చేస్తున్న ఆధారాలు ఉన్నాయని, వాటిపై విచారణ జరపాల్సిందిగా విజిలెన్స్ మరియు ఇతర ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు.జాతీయ జెండా స్థాపనపై వ్యయాలు:?35 లక్షల వ్యయంతో జాతీయ జెండా ఏర్పాటుకు నిర్ధారించడాన్ని ఆయన అనవసరం అన్నారు. పట్టణంలో మౌలిక సదుపాయాలు లేని పరిస్థితిలో ఈ ధనం వృథాగా వెచ్చించడం ప్రజాధనం దుర్వినియోగమేనని వ్యాఖ్యానించారు.అవినీతి, అక్రమాలపై కఠిన చర్యలు తీసుకునే వరకు బహుజన సమాజ్ పార్టీ పోరాటం చేస్తుందని, అవసరమైతే న్యాయపోరాటానికి వెళ్ళి పాలకులను జవాబుదారులను చేయించామని శ్రీనివాస్ స్పష్టం చేశారు.ప్రజల ధనం యొక్క ఉపయోగం అడ్డగోలుగా జరిగిందని నిరూపించడానికి తమ వద్ద కొన్ని ఆధారాలు ఉన్నాయని, వాటిని తగు అధికారులకు అందజేస్తామని తెలిపారు.

## ఎస్సీ వర్గీకరణ అంటే మాల సోదరులకు భయం ఎందుకు



మన సాక్షి గొంతుక రంగా రెడ్డి జిల్లా బ్యూరో ఎస్సీ వర్గీకరణ అమలు చేసుకోవచ్చు అని ఆనాడే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, రాజ్యాంగంలో పొందుపరిచారు అని షాద్ నగర్ నియోజవర్గ దళిత నేత ఎర్రోళ్ల జగన్ మాదిగ గుర్తు చేశారు. అసలు ఎస్సీ వర్గీకరణ అంటే మాల సోదరులకు భయం ఎందుకు సమాధానం చెప్పాలి అన్నారు.. అంబేద్కర్ గారు రాసిన రాజ్యాంగం ప్రకారంగా పెద్ద రాష్ట్రాలు చిన్న రాష్ట్రాలుగా విడిపోవచ్చునని ఆనాడే రాజ్యాంగంలో పొందు పరిచారు రాజ్యాంగం ప్రకారంగానే తెలంగాణ రాష్ట్రం వచ్చిందని గుర్తు చేశారు. ఎస్సీ వర్గీకరణ కూడా రాజ్యాంగంలో ఉన్నది అని తెలిసి కూడా.రాజ్యాంగాన్ని వ్యతిరేకిస్తున్న నా మాల సోదరులారా అంబేద్కర్ వారసులు ఎలా అవుతారు.. రాజ్యాంగం ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు ఎస్సీ లో ఉన్న 59 ఉపకులాల పేర్లతో విద్యా రంగాలలో. ఉద్యోగారంగాలలో రాజకీయ రంగాలలో అనుభవిస్తూ 59 ఉపకులాల పేర్ల తో దోచుకొని అనుభవిస్తున్నారని గుర్తు చేశారు.. ఇది గమనించిన సుప్రీంకోర్టు న్యాయ వ్యవస్థ మాదిగలకు .మాదిగ ఉపకులాలకు అన్యాయం జరుగుతుందని ఎస్సీ వర్గీకరణ రాష్ట్రాల వారిగా అమలు చేసుకోవచ్చు అని తీర్పునిచ్చిందని గుర్తు చేశారు. ఉదాహరణకు ఒక తల్లికి నలుగురు కొడుకులు తల్లి చేసిన ఒక్క రొట్టె నలుగురు కొడుకు లారా సమానంగా తినండి అని చెప్పింది. . అందులో నలుగురిలో ఒక్కరు ఆ ముగ్గురి దగ్గర నుండి బలంగా ఉన్న అన్న తమ్ముళ్లలో ఒక్కడు . ప్రతిరోజు రోజు లాక్కొని మొత్తం తింటున్నాడు మిగిలిన ముగ్గురు అన్నదమ్ములు ఆకలితో బక్క చిక్కిపోయారు.. . ఆ తల్లి గమనించి నాలుగు భాగాలుగా విభజించి సమానంగా నలుగురు కొడుకులకు సమానంగా పెట్టింది అని గుర్తు చేశారు.. . నా మాల సోదరులు మరి మాకు ఒక్కరికే ఆ ఒక్క రొట్టె మాకే కావాలని అనుకున్న సంగతి కూడా గుర్తు చేశారు.. అందుకోసమే ఎస్సీ లో ఉన్న 59 ఉపక్కులాలకు సనంమానంగా ఎస్సీ రిజర్వేషన్లు పంచాలని ఉద్దేశంతో సుప్రీమ్ కోర్టు తీర్పునిచ్చిన సంగతి కూడా గుర్తు. ఎస్సీ వర్గీకరణకు ఎన్ని అడ్డ కాలు వేసిన ఎస్సీ వర్గీకరణ మాత్రం రాజ్యాంగం స్ఫూర్తితో. సుప్రీంకోర్టు ఆదేశాలతో కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి గారు.ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో పెడతారని మాదిగలకు పూర్తి నమ్మకం ఉందని . షాద్ నగర్ నియోజకవర్గం దళిత నేత ఎర్రోళ్ల జగన్ మాదిగ గుర్తు చేశారు.

## దీపాల అలంకరణలో అమ్మవారు

మనసాక్షి గొంతుక మెదక్ ప్రతినిధి ఈరోజు ఏడుపాయల్లో కార్తీకమాసం చివరిరోజు సందర్భంగా అమావాస్య ఆదివారం అమ్మలగన్న అమ్మ వనదుర్గమ్మ సన్నిధిలో ఈవో చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పార్థివ్ శర్మ అమ్మవారి రూపంలో దీపాల అలంకరణ కార్తీక మాసం చివరి రోజు కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా ఆలయ సిబ్బంది తగిన ఏర్పాట్లు చేశారు



## బీసీ కుర్చీలపై అగ్రకులాల కబ్జా ఇంకెన్నాళ్లు?



మన సాక్షి గొంతుక/తెలంగాణ బ్యూరో షాద్ నగర్ నియోజకవర్గంలో బీసీ సేన ఆధ్వర్యంలో కులగణనపై చర్చ వేదిక ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీలు మరియు సంఘాల నాయకులు పాల్గొన్నారు. ముఖ్యంగా బీజేపీ, కాంగ్రెస్, తెరాస, బీఎస్పీ, ఎంఆర్పీఎస్, రాజ్యాంగ పరిరక్షణ సమితి, వికలాంగుల సంఘం వంటి పలువురు ప్రతినిధులు పాల్గొని కులగణన అంశంపై తమ అభిప్రాయాలను వెల్లడించారు.నాయకులు మాట్లాడుతూ, కులగణన చేయడం సమాజ హితానికి అవసరమని పేర్కొన్నారు. అయితే అది పేపర్ పనిగా మాత్రమే మిగిలిపోవద్దని, ఆచరణలోకి తీసుకురావాల్సిన బాధ్యత రాజకీయ పార్టీలు, ముఖ్యంగా బీసీలకు ఉందన్నారు. ఇది సమగ్ర కుటుంబ సర్వేలా పరిమితం కాకుండా, నిజమైన గణనగా ఉండాలని సూచించారు.బీసీ జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో బీసీలను ఓట్లు వేసుకునేందుకు మరియు పనిచేయించుకోవటానికి మాత్రమే,ఉపయోగిస్తున్నారని, కానీ రాజకీయ కుర్చీలు మాత్రం అగ్రకులాలకు కట్టబెట్టడం అన్యాయమని విమర్శించారు.ఐక్యతే బలమని పిలుపు:బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలు ఐక్యంగా నిలిస్తే అగ్రకులాల ఆధిపత్యాన్ని తగ్గించవచ్చని నాయకులు వ్యాఖ్యానించారు. వారు రాజకీయ కుర్చీలను కబ్జా చేయకుండా ఉండటానికి సమిష్టి కృషి అవసరమని తెలిపారు.ఈ చర్చలో పాల్గొన వారిలో ,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య,బీసీ జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ,రాజ్యాంగ పరిరక్షణ సమితి అధ్యక్షులు రాము,ఎంఆర్పీఎస్ జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ళ నర్సింహ మాదిగ,బీసీ సేన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్ ముదిరాజ్,బీఎస్పీ తాలూకా అధ్యక్షులు నీరటి రాజు,డిఎస్పీ నర్సింగ్,బీసీ సేన అసెంబ్లీ అధ్యక్షులు నరేష్,బీసీ సేన ప్రధాన కార్యదర్శి నరసింహ చారి,బీసీ సేన పరుఖ్ నగర్ మండల అధ్యక్షులు మల్లేష్,బీసీ సేన నందిగామ నాయకులు కుర్మ కృష్ణ (కిట్టు)బీజేపీ నాయకులు రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.కులగణనను సమర్థించడమే కాకుండా, దీన్ని ప్రామాణికంగా ఆచరణలో అమలు చేయాలని పాల్గొన్నవారు పిలుపునిచ్చారు. కులగణనతో సామాజిక న్యాయం సాధ్యమవుతుందని వారు నొక్కి చెప్పారు.

## షాద్ నగర్ పట్టణంలో ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా

### విద్యార్థులకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్






మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో షాద్ నగర్ పట్టణంలోని పద్మావతి కాలనీలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రజా పాలన విజయోత్సవాల వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేయడానికి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, మరియు అన్ని వర్గాల ప్రజల భాగస్వామ్యంతో విజయోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, విద్యారంగంలో ప్రవేశపెట్టిన అనేక సంస్కరణల గురించి ఆయన ప్రత్యేకంగా వివరించారు.డైట్ చార్జీలు మరియు కాస్మొటిక్ ఛార్జీల పెంపుదలడీఎస్సీ ద్వారా ఉపాధ్యాయుల నియామకాలు,పారదర్శకమైన బదిలీ విధానం వంటి కీలక సంస్కరణల ద్వారా విద్యారంగానికి కొత్త దిశానిర్దేశం అందించామని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో ప్రముఖ అధికారులు మరియు నాయకులు, మండల విద్యాధికారి మనోహర్, మున్సిపల్ కమిషనర్ వెంకన్న, తహశీల్దార్ పార్థసారథి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, టౌన్ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, మరియు సీనియర్ నాయకులు తిరుపతి రెడ్డి, ఖదీర్, యాదగిరి యాదవ్, రాయికల్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, మరియు స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని విజయోత్సవాలను ఘనంగా జరిపారు.

## మాదిగల ఐక్యతను దెబ్బతీయాలని చూస్తే సహించేది లేదు



మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ టౌన్: పట్టణంలోని ధర్మకంచ అంబేద్కర్ నగర్ కమ్యూనిటీ హాల్ నందు మాదిగ నాయకులు ఉడుగుల సాగర్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సంధర్భంగా మాదిగల అస్తిత్వ పోరాటం ఐక్య కార్యాచరణ పై చర్చ జరిగింది.ఇటీవల భారతీయ అత్యున్నత న్యాయస్థానం మాదిగ జాతికి ఇచ్చిన తీర్పును కొంతమంది దుష్టశక్తులుసోషల్ మీడియా కేంద్రంగా మాదిగలను రెచ్చగొట్టి వారి ఐక్యతను దెబ్బ తీయాలని మరియు అవహేళన చులకనగా భావంతో మాట్లాడుతున్న వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని మాదిగల పోరాటానికి అభిప్రాయ స్వీకరణకు సమావేశం అయ్యారు.డాక్టర్ రాజమౌళి,డాక్టర్ సుగుణాకర్ రాజ్, కౌన్సిలర్లు గాదపాక రామచందర్,ముస్త్యాల చందర్ ఏఎంసీ డైరెక్టర్ బొట్ల నర్సింగరావు,మాజీ కౌన్సిలర్ ఉడుగుల యాదగిరి,మేడ శ్రీనివాస్ దళిత నాయకులు ఉడుగుల కిష్టయ్య,బొట్ల మల్లయ్య,మల్లిగారి రాజు,ఉడుగుల రమేష్, ఉడుగుల నర్సింలు,రామగుల్ల విజయ్ అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు నిర్మాల రాములు,మల్లి గారి మధు సుద్దాల కుమారస్వామి ఎమ్మార్పీఎస్ నాయకులు గద్దల కిషోర్,రాగళ్ల ఉపేందర్,సందేళ్ల రవి రవి,తిప్పారపు ఆనంద్,పానుగంటి ప్రవీణ్,మిద్దపాక స్టాలిన్,వంగపల్లి శ్యామ్,తిప్పారపు విజయ్, వంగపల్లి శ్రీకాంత్,రామకృష్ణ తోకల శ్రీనివాస్,తిప్పారపు ప్రసాద్,నల్ల అశోక్,పాలమాకుల రమేష్,బొట్ల శంకర్,కొయ్యడ పృథ్వి,తోట జాన్, తోట సునీల్,గంగారపు కిషన్,దేవులపల్లి సుదర్శన్, తొట సుబ్బారెడ్డి,ఉమేష్,తిప్పారపు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## కలకు దక్కిన అరుదైన గౌరవాలు



డిసెంబర్ 1 మన సాక్షి గొంతుక ఆత్మకూర్ ఎం మండలం పల్లెర్ల గ్రామ వాసి అయిన తండ పాండు కళ్యాణి లా కూతురు బిందుశ్రీ కి త్యాగరాయ గాన సభ చిక్కడపల్లి హైదరాబాద్ లో విశ్వ ఆర్ట్స్ వారు నిర్వహించిన అవార్డు ఫంక్షన్ లో ఉత్తమ నాట్య కారిణి గా అవార్డు మరియు మెగా వరల్డ్ రికార్డ్స్ సర్టిఫికెట్ లను అందుకోవడం జరిగినది,ఈ కార్యక్రమంలో బిందుశ్రీ నాట్య గురువు రమేష్ రాజ్,బిందుశ్రీ తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు,

## బియ్యం వితరణ చేసిన బారాస సీనియర్ నాయకులు రాజు యాదవ్

మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్:మండలంలోని పెంబర్తి గ్రామ వడ్డెర కాలనీకి పల్లపు రేణుక గారు ఇటీవల మరణించగా వారి కుటుంబానికి బారాస సీనియర్ నాయకులు కొండబోయిన రాజు యాదవ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారువారి కుటుంబ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా మానవతా హృదయంతో బాధిత కుటుంబానికి 50 కేజీల బియ్యం వితరణ చేశారు.రాజు యాదవ్ కు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.



## శ్రీదత్తాత్రేయ స్వామి దేవాలయంలో సీసీ కెమెరాలు

### బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు నందారం అశోక్ యాదవ్ పోలీసుల ప్రకటనను స్వాగతిస్తూ

(మన సాక్షి గొంతుక / రంగా రెడ్డి జిల్లా బ్యూరో)బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు నందారం అశోక్ యాదవ్





ఆధ్వర్యంలో షాద్ నగర్ పట్టణంలోని 3వ వార్డు చటాన్ పల్లిలో గల శ్రీదత్తాత్రేయ స్వామి దేవాలయంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది. షాద్ నగర్ పోలీసులు ఇటీవల చేసిన ప్రకటనలను స్వాగతిస్తూ ఆదివారం ఉదయం ఈ సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా అశోక్ యాదవ్ మాట్లాడుతూ, సమాజంలో నివసించేప్పుడు ప్రతి ఒక్కరి బాధ్యతగా అనుకోని సహాయం అందించడం అవసరం అని చెప్పారు. ఆయన భవిష్యత్తులో సీసీ కెమెరాలు దేవాలయాల సంరక్షణలో ఎంతో ఉపయోగపడతాయని, ఇవి భద్రత పెంచడం మరియు బాధ్యతగా అందరినీ ప్రోత్సహించడం కొరకు మిత్రమై ఉంటాయని తెలిపారు.

## పంతం రాములమ్మ కుటుంబానికి

### 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం

నంది వనపర్తి మాజీ సర్పంచ్ రాజు నాయక్ ఉప సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి



మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం: రంగారెడ్డి జిల్లా యాచారం మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామానికి చెందిన పంతం రాములమ్మ అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న నంది వనపర్తి మాజీ సర్పంచ్ రాజు నాయక్,ఉప సర్పంచ్ మూడేళ్ల గోవర్ధన్ రెడ్డి , బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని ఇచ్చి అప్పన్న హస్తంగా ఉంటామని 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.తదుపరి అవసరాలకు అండగా ఉంటామని వారు తెలిపారు.

## దుర్గమ్మను దర్శించుకున్న అడిషనల్ కలెక్టర్

మన సాక్షి గొంతుక మెదక్ ప్రతినిధి



మెదక్ జిల్లా అడిషనల్ కలెక్టర్ నగేష్ ఏడుపాయల వన దుర్గ భవాని అమ్మవారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు, ప్రత్యేక పూజలు నిర్వహించారు, వీరికి శాల్వాతో ఘనంగా సత్కరించి ప్రసాదం అందజేశారు వీరి వెంట పోలీస్ సిబ్బంది మరియు దేవస్థానం సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నడికూడ రఘునాథ్ యాదవ్ అంతర్జాతీయ సేవారత్న అవార్డు

(మన సాక్షి గొంతుక / రంగా రెడ్డి జిల్లా బ్యూరో)ఈ నెల 15వ తేదీన ఢిల్లీలో జరుగనున్న అంతర్జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే కార్యక్రమంలో రాష్ట్రపతి చేతుల మీదుగా అంతర్జాతీయ సేవారత్న అవార్డు కోసం షాద్ నగర్ కు చెందిన నడికూడ రఘునాథ్ యాదవ్ ఎంపికయ్యారు. ఈ అవార్డు ప్రతి రాష్ట్రం నుంచి ఒక్కరిని ఎంపిక చేసే ప్రక్రియలో, ఈసారి తెలంగాణ రాష్ట్రం నుండి అఖిలభారత యాదవ మహాసభ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి నడికూడ రఘునాథ్ యాదవ్ కు దక్కింది.బహుజన సాహిత్య






అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఎంఎం గౌతం ఆధ్వర్యంలో నడికూడ రఘునాథ్ యాదవ్ సేవలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేయడం జరిగింది.నల్ల రాధాకృష్ణ మాట్లాడుతూ, బహుజనులకు నిరంతరం సేవలందిస్తూ, నిరుపేదలకు, బీద విద్యార్థులకు, మరియు స్వచ్ఛంద సేవా కార్యక్రమంలో ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తున్నవారిని గుర్తించి, రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు ఇవ్వడం ద్వారా వారి సేవలను మరింత విస్తరించడమే ఈ అవార్డుకు ఉద్దేశమని చెప్పారు.ఈ కార్యక్రమంలో అఖిలభారత యాదవ మహాసభ షాద్ నగర్ తాలుకా అధ్యక్షుడు షాబాద్ మల్లేష్ యాదవ్, మెండే కృష్ణ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు బాతుకు దేవేందర్ యాదవ్, పద్మారం వెంకటేష్ యాదవ్, షాద్ నగర్ మున్సిపాలిటీ టౌన్ అధ్యక్షుడు నక్క బాల్ రాజ్ యాదవ్, ఫరూక్ నగర్ మండల అధ్యక్షుడు బాలమోణి మల్లేష్ యాదవ్, కొత్తూరు మండల అధ్యక్షుడు దన్నాడ జంగయ్య యాదవ్, భయ్యని రవీందర్ యాదవ్, చౌదరిగూడ మండల అధ్యక్షుడు అంకం శేఖర్ యాదవ్, నడికూడ రమేష్ యాదవ్, నడికూడ మహేందర్ యాదవ్ తదితరులు పాల్గొని, అంతర్జాతీయ సేవారత్న అవార్డు గ్రహీత నడికూడ రఘునాథ్ యాదవ్ ను ఘనంగా సత్కరించారు.

## కొత్తూరులో ఘనంగా ప్రజాపాలన వారోత్సవాలు

### విద్యార్థి విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

### పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేత

### బహుమతులు అందజేసిన కొత్తూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్

(మన సాక్షి గొంతుక / రంగా రెడ్డి జిల్లా బ్యూరో)



కొత్తూరు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రజాపాలన వారోత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా కొత్తూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం విద్యాభివృద్ధికి, పేద విద్యార్థులకు ఎంతో ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు చెప్పారు. ఆయన మాట్లాడుతూ, డీఎస్సీ ద్వారా కొత్త టీచర్ల నియామకాలు, గురుకుల పాఠశాలలో 40% కాస్మోటిక్ చార్జీల పెంపు, ఇంటిగ్రేటెడ్ స్కూల్‌లు ఏర్పాటు వంటి అనేక సంక్షేమ పథకాలు విద్యార్థుల భవిష్యత్తు కోసం తీసుకున్న నిర్ణయాలుగా వివరించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించి, అందులో గెలిచిన విద్యార్థులను జాండగూడెం సుదర్శన్ గౌడ్ తన సొంత ఖర్చుతో బహుమతులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రవీందర్ రెడ్డి, ఎంపీడీవో అరుంధతి, ఎంఈఓ అంగూర్ నాయక్, కమ్మరి జనార్ధన్ చారి, పీర్లగూడెం మహేష్ గౌడ్, తుప్పర రమేష్, ఆంజనేయులు గౌడ్, చింత సాయి తేజేశ్వర్, హుసేన్, మరియు స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణా తొలి అమరుడు పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ గారి 15 వ వర్ధంతి నివాళులు

**మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ టౌన్:**



పట్టణంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ముదిరాజ్ ఎంప్లాయిస్ ప్రొఫెషనల్ అసోసియేషన్ జనగామ ఆధ్వర్యంలో తెలంగాణా తొలి అమరుడు పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ గారి 15 వ వర్ధంతిని ఘనంగా నిర్వహించి వారి చిత్ర పటానికి నివాళులు అర్పించడం జరిగింది.కార్యక్రమంలొ ముదిరాజ్ లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ముదిరాజ్ సంఘం జిల్లా సీనియర్ నాయకులు పిట్టల కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకు పోలీస్ కిష్టయ్య గారి పాత్ర మరువలేనిదని వారి ఆశయ సాధన గత పాలకులు 10 సంవత్సరాలలో నెరవేర్చలేదని గుర్తు చేశారు.రానున్న రోజులలో పోలీస్ అమరవీరుడు కిష్టయ్య ముదిరాజ్ గారి వర్ధంతిని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని మరియు వారి స్మారక స్థూపాన్ని గన్ పార్క్ వద్ద నిర్మించి అధికారికంగా వర్ధంతి కార్యక్రమాలు ప్రతి సంవత్సరం నిర్వహించాలని అన్నారు.మేపా సీనియర్ నాయకులు కీర్తి వీరేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరుడు కిష్టయ్య ముదిరాజ్ గారేనని ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించాలని,ముదిరాజ్ జాతి కొరకు జనగామ జిల్లా మేపా అహర్నిశలు పనిచేస్తూ జాతి అభివృద్ధి కొరకు పనిచేస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ నాయకులు మామిండ్ల అంజయ్య ముదిరాజ్,కోటి ముదిరాజ్,పెండల శ్రీనివాసు ముదిరాజ్,సానబోయిన ఉమేష్ ముదిరాజ్,నీల యాదగిరి ముదిరాజ్,తుపాకుల రాములు ముదిరాజ్,ఏసబోయిన బాల నరసయ్య ముదిరాజ్,శంకర్ ముదిరాజ్ రాజబోయిన లక్ష్మీనారాయణ ముదిరాజ్,పిట్టల సురేష్ ముదిరాజ్,కాగితాల అజయ్ ముదిరాజ్ దండు ఉపేందర్ ముదిరాజ్,రాజశేఖర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యకు పెద్ద ఎత్తున బడ్జెట్ కేటాయించాలి..!

విద్యతోనే పేదరికని జయించవచ్చు.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యపై ప్రధానంగా దృష్టి పెట్టాలి..
ప్రొఫెసర్ హరగోపాల్మన సాక్షి గొంతుక / రంగా రెడ్డి జిల్లా బ్యూరో



షాద్ నగర్ పట్టణంలోని సాయిరాజా ఫంక్షన్ హాల్ లో డిటిఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు జి. చంద్రరెడ్డి ఆధ్వర్యంలో ఉద్యోగ విరమణ విద్యా సదస్సు అభినందన సభ లో ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ సమావేశాల్లో విద్యకి పెద్ద ఎత్తున బడ్జెట్ కేటాయించాలని ఆహ్వానించారు.ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ, విద్య ద్వారా పేదరికాన్ని అధిగమించవచ్చని పేర్కొన్నారు. అయితే, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ లో విద్యపై కేటాయించే నిధులను తగ్గించడం సరైనది కాదని, గత పాలకులు చేసిన తప్పులను ఇప్పటి పాలకులు పునరావృతం చేయవద్దని అన్నారు.విద్య విధ్వంసానికి అనేక కారణాలు ఉన్నాయని, పాలకులు వాటిపై దృష్టి సారించి పేద విద్యార్థులకు మరియు గిరిజనులకు నాణ్యమైన ఉచిత విద్య అందించాలని సూచించారు. అదేవిధంగా, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన భోజనం అందించాల్సిన అవసరం ఉందని చెప్పారు.ఉపాధ్యాయ వృత్తి పాఠశాలకే పరిమితం కాకుండా, సామాజిక బాధ్యతగా ప్రజా సమస్యలపై కూడా పని చేయాలని, ఉపాధ్యాయులు ఈ విధంగా బాధ్యతలు తీసుకోవాలని ప్రొఫెసర్ హరగోపాల్ సూచించారు.

RNI: TELTEL12349
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం 02 డిసెంబర్ 2024

# రామలింగేశ్వర స్వామి దేవస్థానం లో అన్న పూజ కార్యక్రమం

మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ టౌన్:



శివునికి అత్యంత ప్రీతియైన మాసం కార్తీక మాసం సందర్భంగా పట్టణంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం శివాలయంలో కార్తీక మాసం పురస్కరించుకొని నెల రోజుల పాటు పెద్ద ఎత్తున భక్తులు అర్చనలు అభిషేకాలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు స్వామివారికి నిర్వహించడం జరిగినది. ఈనెల 28 న శ్రీ గంగా పార్వతి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణం,29 న లక్షవర్తీ జ్వలనం,ఆదివారం స్వామివారికి ప్రత్యేక “అన్న పూజ” కార్యక్రమం దేవాలయ పూజారి శివరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఉపాధ్యక్షులు మహంకాళీ హరిశ్చంద్ర గుప్త,ప్రధాన కార్యదర్శి కోకల మల్లేశం,కోశాధికారి అయిత శ్రీనివాసులు,సభ్యులు పుల్లూరు శ్రీనివాస్,దారం సోమయ్య,మారం శ్రీనివాస్,టి. బాలా చారి,పన్నీరు ప్రసాద్,కొండూరు రవి,బజ్జూరి సంపత్,ఎర్ర మల్లికార్జున్,నాళ్ల మధు,లగిశెట్టి వీరలింగం మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 10న జరిగే మాదిగల ఆత్మీయ సమ్మేళనానికి తరలి రావాలి

మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:



యాచారం మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామంలో ఆదివారం ఎమ్మార్పీఎస్, విహెచ్పిఎస్, ఎమ్ ఎస్ ఎఫ్, మాదిగ జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు డిసెంబర్ 10న జరిగే మాదిగల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బహిరంగ సభను విజయవంతం చేయాలని జేఏసీ కమిటీ సభ్యులు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత 30 సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎన్నో ఉద్యమాలు, పోరాటాలు చేస్తున్న క్రమంలో ఎంతోమంది మాదిగ బిడ్డలు ఏ బి సి డి వర్గీకరణ కోసం అమరులయ్యారు. అంతిమంగా మాదిగలకు న్యాయమైన డిమాండ్లను గౌరవిస్తూ సుప్రీంకోర్టు తక్షణమే అమలు చేయాలని రాష్ట్రాలకు ఆదేశాలు ఇచ్చింది. రాజకీయ పార్టీలకు అతీతంగా మాదిగ జాతి బిడ్డలు సంఘటితంగా వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు బోడ కృష్ణ మాదిగ, బండి మీద కృష్ణ మాదిగ, ఎంఎస్పి అధ్యక్షులు బోడ ముత్యాలు, వీహెచ్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ళ జంగయ్య, ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి ,ఎమ్మెస్ ఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలి: జిల్లా ఉపాధ్యక్షులు కాడిగల్ల ప్రవీణ్ కుమార్



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి:

శంకర్‌పల్లి మండల ఎమ్మార్పీఎస్ కార్యవర్గం సమావేశం మండల అధ్యక్షులు బండ్లగూడెం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక అతిథి గృహం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి మాదిగలను మోసం చేసిందని అన్నారు. త్వరలో నూతన గ్రామ కమిటీల నిర్మాణం చెసి ప్రభుత్వంపై ఉద్యమం తప్పదన్నారు. కార్యక్రమంలో ఎం ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నాని భాను ప్రసాద్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు మండల ప్రధాన కార్యదర్శి అందూరి ప్రశాంత్ మాదిగ, కోశాధికారి నర్సింలు మాదిగ, ప్రచార కార్యదర్శి ప్రశాంత్ మాదిగ, పరుశురాం, హరిష్, ప్రవీణ్, ప్రభాకర్, సినియర్ నాయకులు లక్ష్మయ్య, శంకర్, కుమార్ పాల్గొన్నారు.

# బ్రహ్మాండమైన విజయంతో నన్ను ఆశీర్వదించిన బ్రాహ్మణ సంఘం సభ్యులకు నా ధన్యవాదాలు : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గౌడ్

మన సాక్షి గొంతుక / రంగా రెడ్డి జిల్లా బ్యూరో




కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 130 వ డివిజన్ లో జీడిమెట్ల డివిజన్ లోని ప్రశాంతి వనంలో గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం కు ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ, గత మూడు పర్యాయాలు తన వెంట ఉంటూ, ఆయనకు నిండు మనసుతో ఆశీర్వదించి, ఎన్నికల్లో బ్రహ్మాండమైన విజయాన్ని అందించిన బ్రాహ్మణ సోదరులకు తన ధన్యవాదాలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ, తన వెంటే ఉంటూ, అఖండ మెజార్టీతో గెలిపించిన బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులకు తన కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, ఫెరోజ్, పివి. భాస్కర్ రెడ్డి, హరిబాబు యాదవ్, పూర్ణచందర్ గుప్తా, చింతయ్య యాదవ్, జగతయ్య, వొల్లూరి ప్రసాద్, గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్, ముఖ్య సలహాదారులు %ఆ% సీనియర్ రిపోర్టర్ రమేష్ కుమార్, పరశురాం శర్మ, కార్యవర్గ సభ్యులు రాంబాబు, హరి, శ్రీధరాచార్యులు, ఫణీంద్ర, శశిధర్, శ్రీహరి రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# దేశం అభివృద్ధి జరగాలంటే విద్యాభివృద్ధి జరగాలి ..

గ్రామ గ్రామాన ప్రభుత్వ పాఠశాలలు ఏర్పాటు కావాలి..ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ విద్యలో మార్పు రావడం లేదు..విద్యను నిర్వీర్యం చేస్తున్న మాట వాస్తవం..షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..విద్య ద్వారానే సమాజం మార్పు చెందుతుందిగత పదేళ్లలో విద్యను విధ్వంసం చేశారు..నేను చిన్న కుటుంబం నుండి వచ్చాను మికు మాట ఇస్తున్నాను..ప్రొఫెసర్ హరగోపాల్ తో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.పాలకులు ఎవరైనా మొట్టమొదటి ప్రాధాన్యత విద్యకు ఇవ్వాలి..రైతాంగానికి సాగు త్రాగునీరు అవసరం నీళ్లు తెచ్చాకనే నిద్రపోతా





మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పేర్కొన్నట్లు, దేశం అభివృద్ధి చెందాలంటే విద్యాభివృద్ధి పై దృష్టి పెట్టడం అవసరం. గ్రామ గ్రామాన ప్రభుత్వ పాఠశాలలు ఏర్పడాలని, అందులో నాణ్యమైన విద్య అందించాల్సిన అవసరం ఉన్నదని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా, పాలకులు మారుతున్నప్పటికీ, విద్య వ్యవస్థలో మార్పు రావడం లేదు అన్న విషయం ఆయన దృష్టి కు తెచ్చారు. గత పదేళ్లలో విద్యకు జరిగిన విధ్వంసం గురించి ఆయన తెలిపారు. పాఠశాలల్లో సౌకర్యాలు లేకుండా, విద్యార్థులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఎవరైనా పాలకులు వచ్చినా, మొట్టమొదట విద్యకి ప్రాధాన్యత ఇవ్వాలి అని పేర్కొన్నారు.రైతాంగానికి సాగు త్రాగునీరు ఇచ్చే దృష్టితో పనిచేస్తానని, విద్య, వైద్య, అన్నివేళ్లలో ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. “గుడి కంటే బడి ముఖ్యం” అని స్పష్టంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ హరగోపాల్ తో ఆయన విద్యకు ప్రాధాన్యత ఇచ్చే మాట ఇచ్చారు. “నేను మీకు మాట ఇస్తున్నాను, విద్యకి మొదటి ప్రాధాన్యత ఇస్తాను” అని చెప్పారు.

# విద్యుద్దీపాలంకరణలో కలెక్టరేట్,మునిసిపల్,మండల కార్యాలయాలు

మన సాక్షి గొంతుక న్యూస్/ జనగామ టౌన్:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తికానున్న నేపథ్యంలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల సందర్భంగాజిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం,మునిసిపల్ కార్యాలయం,అలాగే అన్ని మండల కార్యాలయాలు విద్యుద్దీపాలతో ముస్తాబయ్యాయి. ఈ క్రమంలో అన్ని కార్యాలయాలు విద్యుద్దీపాలంకరణతో కాంతులీనుతున్నాయి.

# చౌడమ్మ గుట్ట హనుమాన్ దేవాలయంలో అఖండ జ్యోతిని వెలిగించిన

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో





షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సామాజిక శ్రేయస్సు కోసం ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని అఖండ దీపాన్ని వెలిగించారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ పరిధిలోని చౌడమ్మ గుట్ట హనుమాన్ దేవాలయం వద్ద, కార్తీక మాసం చివరి రోజైన అమావాస్య సందర్భంగా ఈ కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ, సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని, ఆ భగవంతుడు అందరికీ శాంతి, అష్టైశ్వర్యాలను ప్రసాదించాలని ఆకాంక్షించారు. అఖండ జ్యోతిని వెలిగించడం ఒక ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమమని, దీని ద్వారా ప్రజలలో శ్రద్ధాభక్తులు మరింతగా పెంపొందుతాయని తెలిపారు. అఖండ దీపం వెలిగించడం అంటే దీర్ఘకాలం పాటు దీపం నిరంతరంగా వెలిగించడం. ఇది పూజలు, వ్రతాల్లో ముఖ్యమైన ఆచారం. పూజా విధానంలో దీపం అనేది ఒక పవిత్ర చిహ్నంగా పరిగణిస్తారు. దీపం ఆర్పకుండా నూనె పోస్తూ దీపాన్ని నిరంతరం వెలిగిస్తూ ఉండటం ఓపికతో కూడిన ప్రక్రియ అని ఆలయ పూజారులు వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, కౌన్సిలర్ లత శ్రీశైలం గౌడ్, నేతలు అగ్గనూర్ బస్వం, ఇబ్రహీం, కొప్పునూరి ప్రవీణ్, మురళీ మోహన్ (అప్పి), శుక్ల వార్డన్ రెడ్డి, ముబారక్ అలీ ఖాన్, లింగారెడ్డి గూడ అశోక్, రాజు, మున్న, వసంతరావు, యాదగిరి, కృష, లక్మయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా అమ్మవారి కృపతో శాంతి, సౌఖ్యాలు ప్రజలకు అందాలని ఎమ్మెల్యే శంకర్ ఆకాంక్షించారు.



# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన కలివేముల మధుబాబు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి:

శంకర్‌పల్లి మున్సిపాల్టీకి చెందిన తీన్మార్ మల్లన్న రాష్ట్ర కమిటీ సభ్యుడు కలివేముల మధుబాబు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో ఆదివారం సీఎం రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మధుబాబు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి కుల గణన నిర్వహణకు ప్రోత్సాహం ఇచ్చినందుకుగాను కృతజ్ఞతలు తెలియజేయడం జరిగిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# లింగాల దివ్య ను సన్మానం చేసిన నేషనల్ హ్యూమన్ రైట్స్ టీం సభ్యులు

దివ్య ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షుడు మంగళ పెల్లి హుస్సేన్

మన సాక్షి గొంతుక /తెలంగాణ బ్యూరో



తొర్రూర్ మండలం డిసెంబర్ 01 ఆదివారం అమ్మపురం గ్రామం మహబూబాబాద్ జిల్లా లింగాల దివ్య, తల్లిదండ్రులు శంకర్, రేణుక,దంపతులకు జన్మించిన దివ్యను నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా, జాతీయ అధ్యక్షుడు మంగళ పెల్లి హుస్సేన్,టీం సభ్యులు కలిసి వారి స్వగృహంలో సన్మానించి స్వీట్ తినిపించడం జరిగింది, ఈ సందర్భంగా అధ్యక్షులు మంగళ పెల్లి హుస్సేన్ మాట్లాడుతూ, డిఆర్ఎస్ కాలేజీ పత్తేపురంలో డీఈడీ పూర్తి చేసి తర్వాత కోచింగ్ తీసుకొని ఏఆర్ కానిస్టేబుల్ గా 2023 ఎగ్జామినేషన్లో ఉత్తీర్ణత సాధించింది 2024లో ఫిబ్రవరిలో కానిస్టేబుల్ గా సెలెక్ట్ అవడంతో పాటు ట్రైనింగ్ కూడా కంప్లీట్ చేసుకుని ఉద్యోగాలలో పనిచేస్తున్న దివ్యను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని కొనియాడారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ రాష్ట్ర ట్రెజరర్ శ్రీరామ్ నవీన్, డిస్టిక్ జాయింట్ సెక్రెటరీ ధర్మేశ్వరరావు, ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ వైస్ ప్రెసిడెంట్ శ్వేత, జాయింట్ సెక్రెటరీ మడిపిద్ధి సంధ్య,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఆరోగ్యమే మహాభాగ్యం

ఉత్సాహం గా 2కె రన్ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:




రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తికానున్న నేపథ్యంలో డిసెంబర్ 1 నుంచి 9 వరకు నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల సంబరాల సందర్భంగా మొదటి రోజు (డిసెంబర్ 1న) జిల్లాలోని నెహ్రూ పార్క్ వద్ద నుంచి జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం వరకు క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 2కే రన్ ను డీసీపీ రాజ మహేంద్ర నాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ "ఆరోగ్యమే మహాభాగ్యం" అనే నినాదంతో పచ్చజెండా ఊపి ప్రారంభించారు.అనంతరం నెహ్రు పార్క్ నుండి కలెక్టరెట్ వరకు సాగిన 2కె రన్ లో కలెక్టర్,డీసీపీ, వివిధ శాఖలకు చెందిన అధికారులు,వాకర్స్,యువత ఉత్సాహం గా రన్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ.. ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించేందుకే కార్యక్రమాన్ని నిర్వహించామని పేర్కొన్నారు.ఆరోగ్యం విషయంలో ప్రతి ఒక్కరూ ప్రత్యేక దృష్టి సారించాలని,శ్రద్ధ వహించాలని, ఇలాంటి రన్స్ పెట్టడం వల్ల ముఖ్యంగా యువత, వయోవృద్ధులకు అత్యంత సహాయకరంగా ఉంటుందనన్నారు.ప్రతీ ఒక్కరికి ఉదయం పూట నడక,రన్నింగ్ లాంటివి అవసరమని,ఈ 2కే రన్ లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కలెక్టర్ ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డీవైఎస్ఓ వెంకట్ రెడ్డి,డీఏఓ రామారావు నాయక్, జనగామ ఏసీపీ పార్థసారథి, డీఈఓ రమేష్,మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు,ఇతర సంబంధిత జిల్లా అధికారులు, సిబ్బంది,పోలీసు అధికారులు, వాకర్ అసోసియేషన్ సభ్యులు, యువత,వయోవృద్ధులు,ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణయ్య జయంతి,వర్ధంతిలను అధికారికంగా నిర్వహించాలి...

మన సాక్షి గొంతుక/ డిసెంబరు 1:



మలిదశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు పోలీస్ కృష్ణయ్య జయంతి,వర్ధంతిలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు చిల్లా సహదేవ్, మచ్చ పారిశ్రామిక సహకార సంఘాల చీఫ్ ప్రమోటర్ కొత్తూరు రమేష్ ముదిరాజ్ లు అన్నారు. పట్టణ కేంద్రంలోని విశ్రాంతి భవనం ముందు అమరవీరుల స్తూపం వద్ద ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో పోలీస్ కిష్టయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం సబ్బండ వర్గాలు చేస్తున్నటువంటి ఉద్యమాన్ని చూసి, చల్లించిపోయి,తనంతట తానే కాల్చుకొని తొలి అమరుడయ్యాడని, అలాంటి మా ముదిరాజ్ ముద్దుబిడ్డ జయంతి, వర్ధంతిలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని, అప్పుడే తన ఆత్మకు శాంతి చేకూరుతుందని అన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ కృష్ణయ్య చిత్రపటాన్ని ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.ట్యాంక్ బండ్ పై కృష్ణయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలి అమరుడిగా ప్రకటించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తొర్రూరు మండల ప్రధాన కార్యదర్శి గంధం చంద్ర మూర్తి ముదిరాజ్, మండల ఉపాధ్యక్షులు కొండ వెంకన్న ముదిరాజ్, నారబోయిన సోమన్న ముదిరాజ్, తొర్రూరు సొసైటీ అధ్యక్షులు శంకరబోయిన టాకన్న,ఉపాధ్యక్షులు రవి, చెర్లపాలెం సొసైటీ ప్రధాన కార్యదర్శి పులిగుజా మహేష్, పులిగుజా రామచంద్రు, మడిపల్లి సొసైటీ అధ్యక్షులు కాగితం యాకన్న, అమ్మాపురం సొసైటీ సభ్యులు పాక కనకయ్య, పాక యాకయ్య ముదిరాజ్, దుంపల వెంకన్న, సాధు రాములు, అరుణ్ ముదిరాజ్, పూర్ణచందర్ రవి, వెంకన్న శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వ్యవస్థపై సత్యం మాట్లాడినది వాస్తవం!

చప్పట్లు కొట్టిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో




షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ, జర్నలిస్ట్ సత్యనారాయణ విద్యా వ్యవస్థపై చేసిన వ్యాఖ్యలు వాస్తవాలని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలు ఉన్నాయనేది నిజమని, విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తక్షణమే పరిష్కరించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు.సత్యనారాయణ విద్యా వ్యవస్థపై మాట్లాడిన తీరు, నిజాలను పునరుద్ఘాటించడమే కాకుండా, పాఠశాలల్లోని పరిస్థితులను స్పష్టంగా చెప్పడం కొందరి ఉపాధ్యాయులను మరియు మేధావులను ఆశ్చర్యపరిచిందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ హరగోపాల్ కూడా ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాల కొరతను ఎత్తిచూపారు. ఆయన వ్యాఖ్యలు, సత్యనారాయణ స్పష్టతతో చెప్పిన విషయాలు విద్యా వ్యవస్థలో మార్పు అవసరాన్ని పునరుద్ఘాటించాయి.ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ, "విద్యా వ్యవస్థలో సమస్యలను నేరుగా అంగీకరించాలి. విద్యారంగానికి ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా మాత్రమే విద్యార్థుల భవిష్యత్తు మెరుగవుతుంది. ఈ మాటల ద్వారా సత్యం ఉన్నదున్నట్టుగా చెప్పడం ప్రశంసనీయం" అని అభిప్రాయపడ్డారు.విద్యా వ్యవస్థలో ఉన్న సమస్యలను గుర్తించి, పరిష్కారాలు అన్వేషించేందుకు ప్రభుత్వాలు మరియు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఈ చర్చల ద్వారా పిలుపునిచ్చారు.

# శంకర్‌పల్లి మున్సిపాల్టీ పరిధిలో స్పెషల్ సానిటేషన్ డ్రైవ్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి




శంకర్‌పల్లి మున్సిపాల్టీ పరిధిలో ప్రజా పాలన విజయోత్సవాల కార్యక్రమంలో భాగంగా ఆదివారం 7, 12 వ వార్డులలో స్పెషల్ సానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, వైస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, కమిషనర్ శ్రీనివాస్, కౌన్సిలర్లు చాకలి అశోక్, వాణి ప్రకాష్, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# హైదరాబాదు తరలిన అంబేద్కర్ మాల సంఘ నాయకులు


మన సాక్షి గొంతుక కోరుట్ల ప్రతినిధి డిసెంబర్ 01:




ఆదివారం హైదరాబాదులో జరిగిన హలో మాల..చలో హైదరాబాద్... మాలల సింహ గర్జనకు జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణ మండల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాల సంఘ నాయకులు సుమారు 1000 మంది బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘ రాష్ట్ర నాయకులు జెండాను ఊపి వాహనాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు కోర్టు తీర్పును వ్యతిరేకిస్తున్నామన్నారు. మాల మాదిగల మధ్య చిచ్చు పెట్టేందుకే మనువాద పార్టీలు ప్రయత్నిస్తున్నా యన్నారు. దేశంలో మాలల సత్తాను చూపిస్తామని తెలిపారు.ఈ మాలల సింహ గర్జనకు రాష్ట్ర నలుమూలల నుండి లక్షలాదిగా మాలలు హాజరై సభను విజయవంతం చేయడం జరిగిందని వారన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బలిజ రాజారెడ్డి, ఉయ్యాల నరసయ్య, రాజనర్సయ్య, ఉయ్యాల శోభన్, బద్ది మురళి, రాజేందర్, రాస మల్ల రాజనర్సయ్య, గోరువంతులు నారాయణ, బొలుమల్ల నరేష్, బద్ది సంజీవ్, గంగారెడ్డి, ఉమ్మడి గంగాధర్, సుమన్, ప్రశాంత్ ,చంద్రం, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నీలో నాలో అందరిలో ఉన్నది దైవమే: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

మన సాక్షి గొంతుక / రంగా రెడ్డి జిల్లా బ్యూరో



షాద్‌నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ జనంపేట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో అమావాస్య పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల నడుమ ఆయన చిన్నారులతో కలిసి భజన పాటలు పాడి దైవసన్నిధిలో ఆత్మీయతను చాటిచెప్పారు.దైవం పై సందేశంఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "నీలో నాలో ఉన్నది దైవం. నీకు నాకు గమ్యమే దైవం. నీవు నేను అందరూ కలిసి ప్రార్థించేది దైవం" అని తెలిపారు. దైవం ధర్మాన్ని కాపాడే శక్తి అని, భక్తుల పాపాలను తొలగిస్తూ, పుణ్యాన్ని ప్రసాదించే దేవతాతత్వాన్ని గుర్తు చేశారు.పూజా కార్యక్రమాలుఅమావాస్య ప్రత్యేక పూజల సందర్భంగా స్వామివారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. భక్తులు విశేష భక్తిశ్రద్ధలతో ఈ పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. భక్తులచే నిర్వహించబడిన అఖండ భజనలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత పవిత్రంగా మార్చాయి.అన్నదాన కార్యక్రమంపూజల అనంతరం భక్తుల సహకారంతో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. "ప్రతీ అమావాస్యకు దాతల సహకారంతో ఆలయ ఆవరణలో అన్నదానం జరుగుతోంది" అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలతో పాటు పరిసర గ్రామాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ప్రజల హాజరుఈ ప్రత్యేక పర్వదిన వేడుకలకు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి, స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. "ఇలాంటి ఆధ్యాత్మిక కార్యకలాపాలు భక్తి భావనను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి" అని స్థానికులు అభిప్రాయపడ్డారు.